https://epaper.neemelukolupu.in/ మీ స్పందనే మా అక్షరం TG/25/062861931467

# నీ మేలుకొలుపు

డిజిటల్ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

నీ మేలుకొలుపు తెలుగు దినపత్రికకు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో అన్ని జిల్లాల స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండలాల వారిగా విలేకరులు కావలెను.

వివరములకు ఈక్రింది ఫోన్ నెంబర్ 9618195554 ని సంప్రదించండి.

ఎడిటర్: భాషవేణి లింగమూర్తి సంపుటి: 01 సంచిక : 331 పేజీలు : 04 ఆదివారం 26-07-2026 వెల :01/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.

## నన్ను హీరోను చేయొద్దు

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు నన్ను హీరోను చేయొద్దు : అభిజీత్ దీప్కే**



2

- నీట్ వివాదంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
- వ్యక్తి పూజతోనే దేశం నాశనమైందని, తనను హీరో చేయొద్దని కోరిన అభిజీత్ దీప్కే
- ఇది తొలి వికెట్ మాత్రమే, విద్యా వ్యవస్థను మార్చే వరకు పోరాటం ఆగదన్న దీప్కే
- ప్రధాని మోదీని ఉద్దేశిస్తూ 'మామూ, తెల్లారింది' అంటూ వ్యంగ్యాస్త్రాలు
- మృతుల కుటుంబాలకు కోటి పరిహారం, ఆందోళనకారులపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్

నీ మేలుకొలుపు,డెస్క్

నీట్ పరీక్షల లీకేజీ వివాదం చివరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు దారితీసింది. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ఆయన తన పదవికి రాజీనామా చేయగా, ఈ పరిణామంపై ఉద్యమానికి నాయకత్వం వహించిన 'కాక్రోజ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే

## తాగునీటి సమస్య పరిష్కారానికి 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం: మంత్రి సీతక్క

నీ మేలుకొలుపు,హైదరాబాద్

2



మిషన్ భగీరథపై మంత్రి సీతక్క శనివారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సమస్యలు రాకుండా 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉందన్నారు. సింగూరు, పాలేరు నీటి నిల్వలపై నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోజువారీ రిజర్వాయర్ల

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

**నైతిక బాధ్యత వహిస్తూ పదవి నుంచి తప్పుకున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి**

**విద్యార్థుల భవిష్యత్తు కోసమే నిర్ణయం తీసుకున్నానని ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడి**

నీ మేలుకొలుపు,డెస్క్

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నీట్ యూజీ పరీక్షలో చోటుచేసుకున్న అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి పంపినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు.

2



**'విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యం'**

నీట్ లీకేజీపై విద్యార్థుల ఆందోళనలు, ప్రతిపక్షాల విమర్శలు కొనసాగుతున్న సమయంలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా రాజకీయంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర మంత్రులతో జరిగిన చర్చల్లో కాక్రోచ్ జనతాపార్టీ ప్రతినిధులు విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ప్రధాన డిమాండ్‌గా పెట్టినట్లు సమాచారం. ఆ డిమాండ్ల నేపథ్యంలోనే ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. రాజీనామా అనంతరం ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ, తనకు వ్యక్తిగత ప్రతిష్ఠ కంటే విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యమని స్పష్టం చేశారు.

**తీవ్రంగా బాధపడ్డా: ధర్మేంద్ర**

గత పది రోజులుగా చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయని పేర్కొన్నారు. దేశ యువత గందరగోళ పరిస్థితుల్లో చిక్కుకోకుండా చూడాలన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ చదువుపైనే దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. నీట్ వివాదాన్ని కొన్ని శక్తులు తమ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే అవకాశం ఇవ్వకూడదని పేర్కొన్నారు. దేశ ఐక్యత, యువత భవిష్యత్తు కాపాడటం అందరి బాధ్యత అని తన రాజీనామా లేఖలో వివరించారు.

**నాలుగు దశాబ్దాలుగా విద్యా రంగంతో అనుబంధం**

తన రాజీనామా లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ విద్యా


## ఇది ప్రజాస్వామ్య విజయం

సోనమ్ వాంగ్‌చుక్

**ఇది ప్రజాస్వామ్య విజయం: కేంద్ర మంత్రి రాజీనామాపై సోనమ్ వాంగ్‌చుక్**

- వీధుల నుంచి పోరాడి సాధించుకున్న ఫలితమన్న వాంగ్‌చుక్
- భయం వీడి గళమెత్తిన పౌరులకు, దేశ యువతకు అభినందనలు
- బాధ్యతాయుత పాలన దాటి విద్యారంగ సంస్కరణల వైపు సాగాలని పిలుపు

2



నీ మేలుకొలుపు,డెస్క్

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా 'ప్రజాస్వామ్య విజయం'గా సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ అభివర్ణించారు. వీధుల నుంచి పోరాడి సాధించుకున్న ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి ఇది నిదర్శనమని చెప్పారు. శనివారం ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసినట్లు ప్రకటించిన వెంటనే వాంగ్‌చుక్ 'ఎక్స్' వేదికగా ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. శాంతి,

## హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు

- హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుదేలైందనే ప్రచారంలో నిజం లేదు: పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ఉద్దేశపూర్వకంగా కొందరు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారన్న పొంగులేటి
- కాంగ్రెస్ పాలనలో 20 శాతం వరకు రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందిందని వెల్లడి
- హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడుతున్నామన్న మంత్రి

2



## ఉజ్జయిని మహంకాళి బోనాలు..

2

**అధికారులకు తలసాని కీలక సూచనలు**



- ఆగస్టు 2న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు
- వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన తలసాని శ్రీనివాస్
- పోలీసుల పాత్ర అత్యంత కీలకమన్న తలసాని

నీ మేలుకొలుపు,హైదరాబాద్

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు

## విద్యార్థులు,ఉద్యమకారుల విజయం

**రాహుల్ పోరాటం,విద్యార్థుల ఐక్యత వల్ల కేంద్రం దిగివచ్చింది: పొన్నం ప్రభాకర్**

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్**

**అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపన్న పొన్నం**

**కేంద్రంపై ఉన్న వ్యతిరేకతకు ఇది నిదర్శనమని వ్యాఖ్య**

నీ మేలుకొలుపు,హైదరాబాద్

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థులు, ఉద్యమకారుల విజయమని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇది అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపని ఆయన అభివర్ణించారు. రాహుల్ గాంధీ

2



## ఆగస్టు నుంచి 'సంజీవని'..

**సద్వినియోగం చేసుకోండి: సీఎం చంద్రబాబు**

- ఆగస్టు నుంచి ఏపీలో సంజీవని ఆరోగ్య పథకం అమలు
- ప్రతి వ్యక్తికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్
- వేదవతి ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందిస్తామని హామీ
- గత ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని సీఎం విమర్శ
- పరదాలు కట్టకుండా ప్రజల మధ్యకు వస్తున్నానన్న చంద్రబాబు


నీ మేలుకొలుపు,డెస్క్

ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'సంజీవని' పథకాన్ని ఆగస్టు నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. "మీ ఆరోగ్యం.. మీ బాధ్యత" అని ప్రజలకు పిలుపునిచ్చిన ఆయన, ప్రభుత్వం అందించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శనివారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరిలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమం బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఆధునిక సాంకేతికతను జోడించి రూపొందించిన ఈ ప్రాజెక్టు విశిష్టతలను ప్రజలకు వివరించారు.

**సంజీవని.. సమగ్ర ఆరోగ్య వ్యవస్థ**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు

2




## నిరసన విరమించిన కాక్రోచ్ జనతా పార్టీ

**డిమాండ్లను అంగీకరించిన కేంద్రం...**



- ప్రధాన డిమాండ్లకు కేంద్రం అంగీకరించడంతో నిరసన విరమించిన సీజేపీ
- నీట్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
- విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని ప్రభుత్వం హామీ
- 36 రోజుల పాటు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కొనసాగిన ఆందోళన
- కేంద్ర మంత్రులు, సీజేపీ నేతల సంయుక్త మీడియా సమావేశంలో ప్రకటన

2

నీ మేలుకొలుపు,డెస్క్

నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో గత కొన్ని వారాలుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ

## ఉజ్జయిని మహంకాళి బోనాలు..

మొదటి పేజీరువాయి

అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్ నేత, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. ఆగస్టు 2న జరగనున్న బోనాల ఉత్సవాల నిర్వహణపై ఆలయ ప్రాంగణంలో ఈరోజు వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఆలయ పరిసరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ... అమ్మవారి దర్శనం, బోనాల సమర్పణ కోసం రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, శాంతిభద్రతల పరిరక్షణకు అదనపు బలగాలను మోహరించడంతో పాటు అత్యాధునిక సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆగస్టు 2న బోనాలు, ఆగస్టు 3న సాయంత్రం జరిగే ఫలహార బండ్ల ఊరేగింపు పూర్తయ్యే వరకు ట్రాఫిక్ డైవర్షన్లు సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. అలాగే వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా, జాతర సందర్భంగా మహంకాళి అమ్మవారికి సమర్పించే ప్రత్యేక చీర తయారీ పనులను తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆలయంలో పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆలయ ఈవో మనోహర్ రెడ్డి, లా అండ్ ఆర్డర్ ఏసీపీ శ్రీధర్, జోనల్ కమిషనర్ మంగతాయారు, హెల్త్ ఆఫీసర్ వర్షితతో పాటు వివిధ శాఖల అధికారులు, ఆర్య సమాజ్, డెక్కన్ మానవ సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇది ప్రజాస్వామ్య విజయం

మొదటి పేజీరువాయి

ఓపిక, పట్టుదలకు దక్కిన ప్రతిఫలమిదని వాంగ్‌చుక్ ఆనందం వ్యక్తం చేశారు. "దేశంలోని ప్రతీ మూల నుంచి భయాన్ని వీడి, గళమెత్తిన పౌరులకు, జెన్-జీ యువతకు, సీజేపీకి నా అభినందనలు. బాధ్యతాయుత పాలన డిమాండ్ నుంచి మొదలైన ఈ పోరాటం, ఇప్పుడు విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణల దిశగా అడుగులు వేయాలి" అని పేర్కొన్నారు. పరీక్షల అక్రమాలు, ప్రశ్న పత్రాల లీక్‌లపై చర్యలు తీసుకోవాలని, ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ వాంగ్‌చుక్ 26 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు, గత 10 రోజులుగా దేశంలో చోటుచేసుకున్న పరిణామాలతో తీవ్ర మనస్తాపానికి గురయ్యానని, పరీక్షల వివాదాన్ని దేశ వ్యతిరేక శక్తులు వాడుకోకుండా చూడటానికే తప్పుకుంటున్నానని ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తన రాజీనామా లేఖను పంపారు. విద్యార్థుల భవిష్యత్తు, పరీక్షల విశ్వసనీయత కాపాడటానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ పరిణామంతో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. ప్రజలు ఐక్యంగా ప్రశ్నిస్తే ఎంతటి ప్రభుత్వమైనా దిగిరాక తప్పదని విద్యార్థి నాయకులు వ్యాఖ్యానించారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

మొదటి పేజీరువాయి

రంగంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణలతో కలిసి పనిచేస్తున్నానని తెలిపారు. బలమైన దేశానికి బలమైన విద్యా వ్యవస్థ పునాది అని తాను ఎప్పుడూ నమ్ముతానని చెప్పారు. నీట్ యూజీ పరీక్షలో అక్రమాలు బయటపడిన వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించిందని ప్రధాన్ తెలిపారు. దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, పరీక్షను రద్దు చేయడం, తిరిగి పరీక్ష నిర్వహణకు తేదీ ప్రకటించడం వంటి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

**'లక్షలాది మంది విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యం'**

నీట్ పరీక్షకు హాజరైన లక్షలాది మంది విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. పరీక్ష వివాదం కారణంగా ఏ ఒక్క ప్రతిభావంతుడైన విద్యార్థి నష్టపోకూడదనే ఉద్దేశంతో పనిచేశానని తెలిపారు. నీట్ ఫలితాల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన పలువురు విద్యార్థులు కూడా మంచి ఫలితాలు సాధించారని చెప్పారు. అయితే కొందరు బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న వ్యక్తులు విద్యార్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

**పేపర్ లీక్‌లపై కఠిన చర్యలు**

దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. పేపర్ లీక్‌లను నియంత్రించేందుకు ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసేలా కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేంద్రం యోచిస్తోంది. ఇటీవల నీట్ వ్యవహారంపై దేశంలోని పలు ప్రాంతాల్లో విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ఢిల్లీ జంతర్ మంతర్ సహా అనేక ప్రాంతాల్లో ఆందోళనలు కొనసాగాయి. విద్యార్థుల న్యాయం కోసం వివిధ సంఘాలు కూడా ఉద్యమించాయి.

**'వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామ్'**

నీట్ పరీక్ష నిర్వహణలో మార్పులు తీసుకురావాలని కేంద్రం నిర్ణయించింది. వచ్చే ఏడాది నుంచి నీట్ పరీక్షను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించే అంశంపై చర్యలు తీసుకుంటున్నట్లు ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. పరీక్షా విధానంలో పారదర్శకత పెంచడం, అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఈ మార్పులు చేపడుతున్నట్లు చెప్పారు. రాజీనామా లేఖలో ప్రధాని నరేంద్ర మోదీకి ధర్మేంద్ర ప్రధాన్ కృతజ్ఞతలు తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా పనిచేసే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు చెప్పారు. దేశ సేవ తన జీవితంలో అత్యంత ముఖ్యమైన బాధ్యత అని పేర్కొన్నారు

## నన్ను హీరోను చేయొద్దు

మొదటి పేజీరువాయి

తీవ్రంగా, భావోద్వేగంగా స్పందించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు తనను హీరోగా కీర్తించవద్దని, ఆ ఘనత తనది కాదని ఆయన స్పష్టం చేశారు. "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు నన్ను హీరోను చేయకండి. దయచేసి ఆ తప్పు చేయొద్దు. ఒక వ్యక్తిని హీరోను చేయడం వల్లే ఈ దేశం నాశనమైంది. ఒక వ్యక్తిని రాజ్యాంగం కంటే, వ్యవస్థల కంటే గొప్పవాడిని చేశారు. సమస్య కంటే వ్యక్తిని గొప్పగా చూసినప్పుడు, ఆ వ్యక్తి దేశాన్ని నాశనం చేయక తప్పదు. కాబట్టి ఎవరూ నన్ను హీరోను చేయవద్దు. నినాదాలు చేయాలనుకుంటే 'భారత్ మాతా కీ జై', 'ఇంక్విలాబ్ జిందాబాద్' అని నినదించండి" అని జంతర్ మంతర్ వద్ద గుమిగూడిన విద్యార్థులను ఉద్దేశించి దీప్కే అన్నారు. ప్రధాని మోదీని ఉద్దేశించి "సుబహ్ హో గయా మామూ" (మామా, తెల్లారింది) అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "ఇప్పుడు ప్రజాస్వామ్యానికి ఉదయం అయింది. దేశ ప్రజలు మేల్కొన్నారు. నేను చెప్పినట్లే ఇది తొలి వికెట్ మాత్రమే. ఇక్కడితో మేము ఆగబోము. ఇది కేవలం ఆరంభం మాత్రమే," అని ఆయన హెచ్చరించారు. ఈ విజయం సామాన్యుడిదని, వ్యవస్థ సృష్టించిన మురికి గుంట నుంచి బయటకు వచ్చిన 'బొద్దింకల' విజయమని అభివర్ణించారు. ఇది దేశ యువత, భవిష్యత్తు, భారతదేశ కలకు దక్కిన విజయమని పేర్కొన్నారు. ఇక, యువతను కాక్రోచ్‌లంటూ వ్యాఖ్యానించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామని దీప్కే అన్నారు. ఆయన వల్లే ఇవాళ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా సాధ్యమైందని వ్యాఖ్యానించారు. గత 36 రోజులుగా 45 డిగ్రీల ఎండలో, వర్షంలో, పోలీసులు నీళ్లు, ఆహారం నిలిపివేసినా మొక్కవోని దీక్షతో పోరాడిన విద్యార్థులకు, వాలంటీర్లకు దీప్కే సెల్యూట్ చేశారు. ఈ దేశం ఎవరో ఒకరి మనసు ప్రకారం కాదని, రాజ్యాంగం ప్రకారమే నడుస్తుందని విద్యార్థులు నిరూపించారని ప్రశంసించారు. "ఒకప్పుడు జంతర్ మంతర్ వద్ద స్వాతంత్ర్యం కోసం తెల్లదొరలతో పోరాడాం. ఇప్పుడు నల్లదొరలను తరిమికొట్టాం" అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఈ పోరాటం ఇంకా ముగియలేదని అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు. ప్రభుత్వంతో ఇంకా చర్చలు జరగాల్సి ఉందని తెలిపారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఆమోదం, నీట్ వివాదంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు రూ. 1 కోటి నష్టపరిహారం, ఆందోళనకారులపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం నుంచి లిఖితపూర్వక హామీ తీసుకుంటామని ప్రకటించారు. విద్యా వ్యవస్థను సమూలంగా మార్చే వరకు తమ పోరాటం ఆగదని ఆయన ప్రతిజ్ఞ చేశారు. ఈ ఉద్యమంలో పోలీసు లాఠీ దెబ్బలు తిన్న విద్యార్థులను స్మరించుకుంటూ ఈ సాయంత్రం దేశవ్యాప్తంగా శాంతియుత కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థులు, ఉద్యమకారుల విజయం

మొదటి పేజీరువాయి

పోరాటం, దేశవ్యాప్తంగా విద్యార్థులు చూపిన ఐక్యత వల్ల కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దనే బలమైన గుణపాఠం కేంద్రానికి దక్కిందని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ పతనానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే మొదటి మెట్టు అని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. విద్యార్థుల నిరసనలను అణచివేసేందుకు విద్యుత్ సరఫరా నిలిపివేసి, మెట్రో సేవలు బంద్ చేసి, లాఠీ ఛార్జీలు జరిపినా వెరవకుండా వేలాది మంది విద్యార్థులు ధర్నాలో పాల్గొనడం కేంద్రంపై ఉన్న తీవ్ర వ్యతిరేకతకు నిదర్శనమని అన్నారు. ఉద్యమించి విజయం సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ ప్రజావ్యతిరేక విధానాలపై ఇదే రీతిలో ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు

## నిరసన విరమించిన కాక్రోచ్ జనతా పార్టీ

మొదటి పేజీరువాయి

(సీజేపీ) తమ నిరసనను విరమించింది. తమ ప్రధాన డిమాండ్ అయిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో పాటు, ఇతర డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర మంత్రులు, సీజేపీ ప్రతినిధులు సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం... కేంద్రమంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ లతో సీజేపీ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా మరో దఫా చర్చలు జరిపారు. చర్చలు ముగిసిన అనంతరం జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లకు అంగీకరించిందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందన్న సద్భావనతో నిరసనను తక్షణమే విరమిస్తున్నట్లు వారు తెలిపారు. తమ మద్దతుదారులంతా శాంతియుతంగా ఇళ్లకు తిరిగి వెళ్లాలని పిలుపునిచ్చారు. మంత్రి రాజీనామాతో పాటు, ప్రభుత్వం మరికొన్ని కీలక హామీలు ఇచ్చినట్లు సీజేపీ నేతలు వెల్లడించారు. నీట్ ఆందోళనల సందర్భంగా విద్యార్థులపై నమోదు చేసిన పోలీసు కేసులను ఉపసంహరించుకుంటామని, భవిష్యత్తులో వారిపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. అలాగే, నీట్ వ్యవహారంలో మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు నిబంధనల ప్రకారం గరిష్ఠ పరిహారం అందజేస్తామని స్పష్టం చేసిందని వివరించారు. ఈ సందర్భంగా సౌరవ్ దాస్ మాట్లాడుతూ, "ప్రభుత్వం మా డిమాండ్లను అంగీకరించింది. కాబట్టి ఆందోళన చేస్తున్న వారందరూ తమ ఇళ్లకు తిరిగి వెళ్లాలని కోరుతున్నాం" అని అన్నారు. అశుతోష్ రంకా మాట్లాడుతూ, "36 రోజుల నిరసన తర్వాత ప్రభుత్వం దిగివచ్చింది. మా డిమాండ్లు తీవ్రమైనవి కావు, చాలా సాధారణమైనవి. ఇప్పుడు ప్రభుత్వం వాటిని ఆమోదించింది" అని పేర్కొన్నారు.

## హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు

మొదటి పేజీరువాయి

హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందంటూ కొంతమంది ఉద్దేశపూర్వకంగా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, ఇందులో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ వద్ద ఉన్న స్పష్టమైన గణాంకాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. గత రెండున్నరేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనలో 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని, ప్లాట్ల విక్రయాలు ఏకంగా 40 శాతం వరకు పెరిగాయని వెల్లడించారు. గత పదేళ్ల పాలనతో పోలిస్తే ఈ రెండున్నరేళ్లలోనే రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పుంజుకుందని తెలిపారు. 2004-2014 మధ్య నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల దూరదృష్టి వల్లే ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ సెక్టార్ అభివృద్ధితో హైదరాబాద్ రోల్ మోడల్‌గా మారి ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని మంత్రి గుర్తుచేశారు. ఇటీవలి దావోస్ పర్యటనలో కూడా పలువురు అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు నగరంలో పెట్టుబడులకు ఆసక్తి చూపారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా రూ.7 వేల కోట్లతో మూసీ ప్రక్షాళన, సుందరీకరణ ప్రాజెక్టును చేపడుతున్నామని... తొలి విడత 28 కిలోమీటర్ల పరిధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించారు. అలాగే పాతబస్తీని కలుపుతూ రెండో విడతగా రూ.24 వేల కోట్ల వ్యయంతో 76 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్ నుంచి ఓఆర్ఆర్‌లను కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో భూముల భద్రత, భరోసా కోసం 'భూభారతి' చట్టాన్ని అందుబాటులోకి తెచ్చామని, దానిలోని చిన్నపాటి సాఫ్ట్‌వేర్ సమస్యలను మరో 15-20 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే జీహెచ్ఎంసీ/కోర్ పరిధిలోని పేదల కోసం తొలి విడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రియల్ ఎస్టేట్ ప్రతినిధుల కోరిక మేరకు అనుమతుల ప్రక్రియలో 'ఫాస్ట్ ట్రాక్' సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

## ఆగస్టు నుంచి 'సంజీవని'..

మొదటి పేజీరువాయి

మాట్లాడుతూ.. విద్య, వైద్యంపైనే ప్రతి కుటుంబం అధికంగా ఖర్చు చేస్తున్న నేపథ్యంలో, ప్రజల ఆరోగ్య బాధ్యతను ప్రభుత్వమే స్వీకరించేలా 'సంజీవని'ని తీర్చిదిద్దామని తెలిపారు. ఈ పథకంలో భాగంగా ప్రతి పౌరునికి ఒక డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, కుటుంబ సభ్యులందరికీ హెల్త్ ఐడీలు జారీ చేస్తామని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజల ఆరోగ్య సమాచారాన్ని ఒకే వేదికపై అనుసంధానం చేస్తామని వివరించారు. కేవలం వ్యాధి వచ్చాక చికిత్స అందించడమే కాకుండా, వ్యాధులు రాకముందే గుర్తించడం (ప్రెడిక్టివ్), నివారణ చర్యలు చేపట్టడం (ప్రివెంటివ్), అవసరమైనప్పుడు నాణ్యమైన వైద్యం అందించడం (క్యూరేటివ్) అనే త్రిముఖ వ్యూహంతో సంజీవని పనిచేస్తుందని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 80 లక్షల మంది తీవ్ర వ్యాధులతో బాధపడుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయని, ఈ పరిస్థితిని మార్చేందుకే ఈ ప్రాజెక్టును తీసుకొస్తున్నామని అన్నారు. నాన్ కమ్యూనికబుల్ వ్యాధులు, మాతా-శిశు సంరక్షణ, 108, 104 సేవలు, ఈ-ఔషధి వంటి అన్ని వ్యవస్థలను ఒకే డిజిటల్ గొడుగు కిందికి తీసుకొస్తామని వెల్లడించారు. భవిష్యత్తులో ఏఐ ఆధారిత వైద్య సహాయం, టెలీమెడిసిన్, రిమోట్ కేర్ వంటి సేవలను కూడా ఇందులో భాగం చేస్తామని తెలిపారు.

**సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట**

ప్రజారోగ్యంతో పాటు సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్లు, అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు, తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం-2.0 వంటి పథకాలతో ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల్లో సృష్టించిన గందరగోళాన్ని సరిదిద్దేందుకు బ్లాక్‌చైన్ టెక్నాలజీతో రీసర్వే చేపడుతున్నామని, వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 2028 నాటికి కడప స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి, రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులతో రాయలసీమను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు.

**గత ప్రభుత్వంపై విమర్శలు.. సాగునీటిపై హామీ**

గత ఐదేళ్లలో గొడ్డలి పార్టీ నేతలు ఒక్క ఎకరాకు అదనంగా నీరు ఇవ్వలేదని, ఒక్క పరిశ్రమ తేలేదని చంద్రబాబు విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులకు పైసా ఖర్చు చేయని వారే ఇప్పుడు రాయలసీమ అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వేదవతి ప్రాజెక్టును రూ.1,768 కోట్లతో పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మూడేళ్లలో 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించామని తెలిపారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం: మంత్రి సీతక్క

మొదటి పేజీరువాయి

నీటిమట్టాలను సమీక్షించాలని సూచించారు. స్థానిక నీటి వనరులను వినియోగించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. బోర్‌వెల్స్ వద్ద రీఛార్జింగ్ పిట్స్, రైన్‌వాటర్ హార్వెస్టింగ్ పనులు వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామాల వారీగా వాట్సాప్ గ్రూపులతో నీటి సరఫరాపై సమాచారం అందించాలని మంత్రి సూచనలు చేశారు. మహిళా సంఘాలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యుల సమన్వయంతో నీటి నిర్వహణ చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకూడదని మంత్రి స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఎల్‌నీనో పరిస్థితులు ఉన్నాయని.. ఆ ప్రభావం తెలంగాణ మీద కూడా ఉందని మంత్రి తెలిపారు. మిషన్ భగీరథ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అశ్రద్ధ, అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని.. చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 16వ ఆర్థిక సంఘం నిధులను తాగునీటి అవసరాల కోసం వెచ్చించుకోవచ్చని తెలిపారు. తాగునీటికి మొదటి ప్రాధాన్యం నివ్వాలని కేంద్రం గైడ్‌లైన్స్ కూడా ఇచ్చిందన్నారు. ఎక్కడైనా గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఏర్పడితే ఆర్థిక సంఘం నిధులతో మంచినీటిని సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తాగునీరు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉండొద్దన్నారు. పైప్ లీకేజీలు, రిపేర్ల కారణంగా ఏదైనా ఒక రోజు నీటిని సరఫరా చేయలేని పరిస్థితుల్లో.. గ్రామస్థులకు ముందుగానే సమాచారం ఇవ్వాలని, అందుకు అనుగుణంగా ప్రజలు సంసిద్ధంగా ఉంటారని చెప్పారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మిషన్ భగీరథ ఇంజనీర్లు మరింత జవాబుదారితనంగా ఉండాలని తెలిపారు. 2023లో కూడా ఇలాంటి పరిస్థితి ఎదురైనప్పుడు సమర్థవంతంగా పనిచేసి ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చేశామని గుర్తుచేశారు. ఎల్‌నినో పరిస్థితులను సవాళ్లుగా తీసుకొని ఎలాంటి సమస్యలు లేకుండా అధిగమించాలని అధికారులకు సీతక్క సూచించారు. కొన్ని గ్రామాల్లో పరిస్థితులు కాస్త ప్రతికూలంగా ఉన్నాయని.. అక్కడ వారం రోజులలోపు ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. మిషన్ భగీరథతో అనుసంధానం చేయని ఆదివాసి గిరిజన గ్రామాల్లో ఏఈలు పర్యటించి వారం రోజుల్లో నివేదిక సమర్పించాలన్నారు. మండల వారీగా సర్పంచ్‌లతో ఏఈలు సమావేశం కావాలని.. మండలంలో జరుగుతున్న మంచినీటి సరఫరాపై సమీక్షా సమావేశం నిర్వహించాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

## ఆషాఢంలో ఆచారానికి అద్దం పట్టిన తోటపల్లి

# తోటపల్లిలో ఘనంగా గోరింటాకు వేడుకలు..

**నీ మేలుకొలుపు సిద్దిపేట జిల్లా జూలై 25:**
హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు వేడుకలను సంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బంక లక్ష్మి చందు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు.గ్రామ పరిసరాల్లోని తాజా గోరింటాకు ఆకులను సేకరించి, సంప్రదాయ పద్ధతిలో రుబ్బి ఒకరికి ఒకరు గోరింటాకు పెట్టుకున్నారు. ఆటలు, పాటలు, జానపద గీతాల మధ్య మహిళలు ఆనందోత్సాహాలతో వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామమంతా సంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించేలా సందడి నెలకొంది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బంక లక్ష్మి చందు మాట్లాడుతూ, ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం తెలుగు సంస్కృతిలో ప్రత్యేకమైన ఆచారమని తెలిపారు. గోరింటాకు శరీరానికి



చల్లదనాన్ని అందించడంతో పాటు చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంలో ఉపయోగపడుతుందని అన్నారు. మహిళల ఐక్యత, ఆనందానికి ప్రతీకగా ఈ వేడుకలు నిలుస్తాయని పేర్కొంటూ, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోలు రాజు, వార్డు సభ్యులు మానుక కుమార్, పోషవేణి కుమార్, శాతవేణి అనూష చందు, బొంగోని రేణుక



రమేష్, పోగుల కవిత సత్యం, కొంగరి స్వరూప మల్లేశం, గుల్ల ఎల్లవ్వ లక్ష్మయ్య, అంగన్‌వాడీ టీచర్ గాదాసు విమల, ఆశా వర్కర్ కోతి వెంకటలక్ష్మి, సి.ఏ. వల్లపు రేణుక, వీవో అధ్యక్షురాలు దొంతర వేణి జ్యోతి, పోసవేని రాధికతో పాటు గ్రామ మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వేములవాడలో ఘనంగా ప్రారంభమైన విశ్వ హిందూ పరిషత్ ప్రాంత వర్షారంభ సమావేశాలు

**నీ మేలుకొలుపు : వేములవాడ, జూలై 25 :**
వేములవాడ :విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే రెండు ప్రాంతీయ సమావేశాలలో భాగంగా ప్రాంత వర్షారంభ సమావేశాలు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.సమావేశాలకు ముందు గోమాత పూజనుభక్తిశ్రద్ధలతోనిర్వహించారు.అనంతరంవేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమం నిర్వహించి, భారతమాత చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి సమావేశాలను అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వ హిందూ పరిషత్ జాతీయ సంయుక్త కార్యదర్శి కోటేశ్వర శర్మ , క్షేత్ర ప్రముఖ్, గుమ్మల సత్యం , ప్రాంత అధ్యక్షులు నరసింహమూర్తి , ప్రాంత కార్యదర్శి లక్ష్మీనారాయణ , జిల్లా అధ్యక్షులు శ్రీ ఇనుగంటి మధుసూదన్ రావు , తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి రాష్ట్ర, జిల్లా స్థాయి బాధ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు గడప కిషోర్ రావు, నాగుల రాములు గౌడ్, వేములవాడ పట్టణ కమిటీ అధ్యక్షులు శ్యామ్ సుందర్, ప్రధాన కార్యదర్శి గోపాల్, ఉపాధ్యక్షులు చేకూర్తి నవీన్, తోట అజయ్, సభ్యులు రాజేష్, బాలకృష్ణ పాల్గొన్నారు. అలాగే కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ప్రపంచంలో అత్యంత ప్రాచీనమైన, గొప్ప కుటుంబ వ్యవస్థ హిందూ కుటుంబ వ్యవస్థేనని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం కుటుంబ విలువలు, పరస్పర గౌరవం, ధార్మిక జీవన విధానానికి ప్రతీక అని వివరించారు.గోమాత విశిష్టతను వివరిస్తూ, భారతీయ సంస్కృతిలో గోమాతకు ఉన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక ప్రాధాన్యతను ప్రతి హిందువు తెలుసుకొని గో సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా హిందూ సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చిస్తూ, మతమార్పిడులు, లవ్ జిహాద్ వంటి అంశాలపై సమాజంలో అవగాహన పెంపొందించి, చట్టబద్ధమైన మార్గాల్లోవాటినిఎదుర్కోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. హిందూ దేవాలయాల పరిరక్షణ, హిందూ ధార్మిక సంప్రదాయాల పరిరక్షణ, సంస్కృతి పరిరక్షణ, సేవా కార్యక్రమాల విస్తరణ, హిందూ సంఘాల బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలనిపిలుపునిచ్చారు.ప్రాంత వర్షారంభ సమావేశాల్లో రాబోయే కార్యాచరణ, సంస్థ విస్తరణ, సేవా కార్యక్రమాలు, ధర్మరక్షణ, సామాజిక సమరసత, యువతలో జాతీయ భావన పెంపొందించే అంశాలపై విస్తృతంగాచర్చలుజరిగాయి.ఈ ప్రాంత వర్షారంభ సమావేశాలు విజయవంతంగాప్రారంభమైనట్లు నిర్వాహకులు తెలిపారు.






# చిరుధాన్య పంటలతో ఆరోగ్యం, ఆర్థిక పరిపుష్టి

**రైతు శిక్షణా కార్యక్రమములో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు**

**నీ మేలుకొలుపు: తూర్పుగోదావరి జిల్లా, జూలై 25:**
ప్రస్తుత ఎల్ నీనో పరిస్థితుల దృష్ట్యా సార్వాలో వరి పంట బదులు రైతులు చిరు ధాన్యపు పంటను సాగు చేస్తే, నాణ్యమైన, పోషక విలువలున్న చిరుధాన్యంలను ఉత్పత్తి చేసుకోవడమే కాకుండా, విలువ ఆధారిత ఉత్పత్తులు మార్కెటింగ్ చేసుకొని ఆర్థికంగా పరిపుష్టి కలుగుతుందని తూర్పు గోదావరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా.చల్లా వెంకట నరసింహ రావు రైతులకు సూచించారు.ఈ సందర్బంగా డా. నరసింహరావు మాట్లాడుతూ వరిపంట బదులు రాగి, కొర్ర వంటి చిరుధాన్యాలు వేసుకొంటే, లాభదాయకంగా ఉంటుందనీ, పెట్టుబడి వ్యయము తక్కువనీ, చీడపీడల తాకిడి తక్కువగా ఉండి, పోషక విలువలున్న చిరు ధాన్యపు పంటను ఉత్పత్తి చేసు కోవచ్చన్నారు. ఒక ఎకరా వరికి కావలసిన నీటితో ఐదు ఎకరాల చోడి పంట సాగు చేయవచ్చని తెలిపారు.అనంతరం ప్రధాన శాస్త్రవేత్త డా. మానుకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ తక్కువ తడులతో, ఎరువులతో ఆరోగ్యమైన పంటను తీసుకోవచ్చన్నారు. తొలిదశలో కలుపునివారణ, సమతుల్యమైన ఎరువులను వాడుతూ, కేవలం 2, 3 తడులతో పంటను తీసుకోవచ్చన్నారు.కేవలం 70 - 85 రోజుల్లో వేసవి పంటగా పండిస్తే, ఎకరాకు నికరాదాయం 20,000 రూపాయలు వరకూ పొందవచ్చన్నారు.జిల్లా వనరుల కేంద్రం ఎ డి ఎ జయరామలక్ష్మి మాట్లాడుతూ, జిల్లాలో రాగి, కొర్రవంటి పంటల పట్ల రైతుల్లో అవగాహన కల్పించి, ప్రోత్సహిస్తున్నామన్నారు.నెమ్మదిగా కొంత విస్తీర్ణం చిరుధాన్యాల సాగుకు ఈ సంవత్సరం కేటాయిస్తామన్నారు.తూర్పుగోదావరి జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు, అధికారులు చేపట్టిన ఈ శిక్షణ కార్యక్రమం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ



కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ భరత్, నీటి సంఘం అధ్యక్షులు బాలాజీ, రాజమండ్రి రూరల్ ఎ డి ఎ శశిబిందు, గోకవరం వ్యవసాయ అధికారిణి రాజరాజేశ్వరి, ఉద్యాన శాఖ అధికారిణి రిని, విఎఎ లు, అభ్యుదయ రైతులు అప్పలస్వామి పాల్గొన్నారు.

# నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

**సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్**

**నీ మేలుకొలుపు :కడప జూలై:25:**
నారాయణ విద్యాసంస్థలలో టీచింగ్ ఇతర తదితర కార్మికులకు మినిమం వేతనం ఇవ్వని నారాయణ యాజమాన్యంపై విచారించి చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మనోహర్, లక్ష్మీదేవి సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటసుబ్బయ్య, చంద్రారెడ్డిలు సంయుక్త ప్రకటనలో లేబర్ అధికారులను డిమాండ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా నారాయణ విద్యాసంస్థలు నడుస్తున్నవని తెలిపారు. ఇందులో నాన్ టీచింగ్, శానిటేషన్ సెక్యూరిటీ,అటెండర్, వంట చేయు వారు తదితర ఇతర కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు .ముఖ్యంగా పులివెందుల, కడప లో ఎక్కువ విద్యాసంస్థలు ఉన్నవని తెలిపారు. ఇందులో పనిచేస్తున్న సిబ్బందికి కనీస వేతనం ఇవ్వడం లేదని తెలిపారు ముఖ్యంగా కలెక్టర్ గారు చెప్పిన ప్రకారం జిల్లాలో ఎక్కడ అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనుస్కిల్డ్ కార్మికులకు మండలాల్లో 560/ మున్సిపాలిటీ ఏరియాలలో 583/ కార్పొరేషన్ లో 605/ సెమీస్కిల్డ్ కార్మికులకు మండలాల్లో ,611/ మున్సిపాలిటీలలో ,635 /కార్పొరేషన్ లో 659/ స్కిల్డ్ కార్మికులకు మండలాల్లో 669/ మున్సిపాలిటీలలో 695/ కార్పొరేషన్ లో 721 రోజుకు ఇవ్వాలని కలెక్టర్ గారు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. వీటిని కడప జిల్లాలో సంస్థలలో, ఫ్యాక్టరీలలో, షాపులలో, విద్యాసంస్థలలో, హాస్పిటల్ లో , పెట్రోల్ బంక్ సినిమా థియేటర్లు ఏ



సంస్థలలో కూడా అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కలెక్టర్ గారి నిర్ణయాలు అమలు చేయాలని కోరారు. సిఐటియుగా అన్ని రకాల కార్మికులకు మినిమం 26,000 వేతనం చేయాలని, రెగ్యులర్ చేయాలని ఈనెల 30వ తేదీ కడప కలెక్టరేట్ వద్ద జరిగే ఆందోళనలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు .కనుక మినిమం వేతనం ఇవ్వని పీఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా చెల్లించని న నారాయణ విద్యాసంస్థలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు కోరారు..

## పూసల కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు..



**నీ మేలుకొలుపు సిద్దిపేట జిల్లా, జూలై 25:**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని శాంతినగర్‌లో పూసల కులస్తుల ఆధ్వర్యంలో గ్రామదేవత ఊరు పోచమ్మ తల్లికి ఘనంగా బోనాల వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పూసల కులస్తులు సంప్రదాయ బోనాలు, యాట పిల్లలతో డప్పు, చప్పుల నడుమ భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోచమ్మ తల్లికి బోనాలు, యాట పిల్లలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రాంతమంతా సస్యశ్యామలంగా మారాలని అమ్మవారిని భక్తులు ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పూసల సంఘం అధ్యక్షుడు గుంటిపల్లి ఆంజనేయులు, పట్టణ సంఘం అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస్, చీఫ్ అడ్వైజర్ ముద్రగోల నాగేందర్, జిల్లా సంయుక్త కార్యదర్శి చేని రాములు, ముద్రగోల శ్యామలతో పాటు మహిళా మండలి సభ్యులు, పూసల కులస్తులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో భజన చేసిన రాయికల్ భజన మండలి



**నీ మేలుకొలుపు : జగిత్యాల జిల్లా, జులై 25:**
తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవాలయం ఆహ్వానం మేరకు రాయికల్ వీరాంజనేయ భజనమండలి సభ్యులు ఆలయ ప్రాంగణంలో భజన చేశారు రాయికల్ లో వీరాంజనేయ భజనమండలి గత నలభై ఏళ్లుగా భజనలు చేస్తూ తరిస్తున్న సంగతి విదితమే ఇట్టి భజన చేసే అదృష్టం కలగడం చాలా సంతోషంగా ఉందని మండలి అధ్యక్షుడు చెంగలి గంగాధర్ తెలిపారు.రాయికల్ హనుమాన్ మందిరంలో పూజ కార్యక్రమం నిర్వహించి రాయికల్ మున్సిపల్ చైర్మన్ శ్రీ కటకం రవి కొబ్బరికాయ కొట్టి ప్రయాణం ప్రారంభం చేయగా సభ్యులు ఆనందం తో ప్రయాణం చేసి మధ్యాహ్నం 3 గంటల నుంచి భజన చేశారు ఈ కార్యక్రమంలోఏనుగు మల్లారెడ్డి, అందె శంకర్, శ్రీరాముల లక్ష్మీనారాయణ, జోగ గంగరాజం, వడ్లకొండ గంగాధర్, కల్లెడ ధర్మపురి, సదుల అశోక్, మల్యాల శ్రీహరి, సుతారి కిషన్, తన్నీర్ వంశీ, పిన్నంశెట్టి ఆదిత్య

## జడ్చర్ల అభివృద్ధికి శ్రీకారం: 2 కోట్లతో నూతన ఫైర్ స్టేషన్ శంకుస్థాపన

### అగ్ని ప్రమాదాల నివారణకు అధునాతన వసతులు: ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

**నీ మేలుకొలుపు: మహబూబ్ నగర్ జిల్లా,జూలై 25:**
మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణం కావేరమ్మ పేట దగ్గర ప్రజా సౌకర్యార్థం నూతనంగా నిర్మించనున్న అగ్నిమాపక కేంద్రం (ఫైర్ స్టేషన్) 2 కోట్ల వ్యయం తో కూడిన పనులకు స్థానిక శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, ఫైర్ స్టేషన్ మౌళిక వసతుల కోసం అదనంగా 3 గుంటల భూమిని సేకరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. జడ్చర్ల నియోజకవర్గ ప్రజల రక్షణ ధ్యేయంగా అత్యవసర సమయాల్లో వేగవంతమైన సేవలు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పట్టణంలో ఫైర్ స్టేషన్ నిర్మాణం పూర్తికావడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ఆస్తి, ప్రాణ నష్టాలను అరికట్టవచ్చని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అగ్నిమాపక శాఖ అధికారులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## నారపోగు వెంకటేశ్వర్లును అభినందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క..



**నీ మేలుకొలుపు : ఖమ్మం జిల్లా,జూలై 25:**
టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియామకమైన ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన నారపోగు వెంకటేశ్వర్లును రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అభినందించారు. రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా శనివారం ఖమ్మంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆయన పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లను ఉప ముఖ్యమంత్రి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని, ఎస్సీల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్, వైరా మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కాపా సుధాకర్, సీనియర్ నాయకులు కాపా అప్పయ్య, కాపా రామారావు, తదితరులు ఉన్నారు. లి

## కేంద్ర మంత్రి పదవికి రాజీనామా.. 'ఎక్స్' బయో మార్చేసిన ధర్మేంద్ర ప్రధాన్

నీట్ పేపర్ లీకేజీ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా చేసిన కొద్ది గంటల్లోనే ఆయన తన 'ఎక్స్' ఖాతా బయోలో మార్పులు చేశారు. తన ప్రొఫైల్ నుంచి "కేంద్ర విద్యాశాఖ మంత్రి" అనే హోదాను తొలగించి, ప్రస్తుతం తనను "సంబల్‌పూర్ ఎంపీ"గా పేర్కొన్నారు. అలాగే బీజేపీ కార్యకర్తగా తన వివరాలను యథాతథంగా కొనసాగించారు.దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీకేజీ, విద్యావ్యవస్థలోని అవకతవకలపై విద్యార్థులు నుంచి వెల్లువెత్తుతున్న నిరసనల నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆయన రాజీనామాకు ఆమోదం లభించింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన దేశ వ్యతిరేక శక్తులు ప్రస్తుత పరిస్థితిని ఆసరాగా చేసుకుని గందరగోళం సృష్టించకుండా నిరోధించేందుకే తాను పదవి నుంచి వైదొలగినట్లు వెల్లడించారు.మే 3న జరిగిన నీట్-యూజీ పరీక్షలో అవకతవకలు జరిగినట్లు అంగీకరించిన ఆయన, బాధ్యత వహించేందుకు తాను ఎన్నడూ వెనుకాడబోనని స్పష్టం చేశారు. "పరీక్ష మాఫియా కారణంగా ఏ ఒక్క ప్రతిభావంతుడైన విద్యార్థి నష్టపోకూడదని, ఎవరికీ అన్యాయం జరగకూడదన్నదే నా సంకల్పం" అని పేర్కొన్నారు. గత పది రోజులుగా చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా కలిచివేశాయని, ఇది కేవలం వ్యక్తిగత ప్రతిష్ఠకు సంబంధించిన విషయం కాదని ఆయన వివరించారు.



## హైకోర్టు స్టేతో తిరిగి పదవి చేపట్టిన పొలంపల్లి సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి

**నీ మేలుకొలుపు: మెదక్ జిల్లా, జులై 25:**
చేగుంట మండలం పోలంపల్లి గ్రామ సర్పంచిగా కొండి రాజలక్ష్మి స్వామి తిరిగి వీధిలోకి చేరారు వారు మాట్లాడుతూ..నాపై కొందరు రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా, తప్పుడు ఫిర్యాదులు చేసి అధికారులను తప్పుదోవ పట్టించారు. ఒక దళిత మహిళా సర్పంచ్ అయిన నన్ను టార్గెట్ చేస్తూ, మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రతిమ సింగ్ 10-07-2026న సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సస్పెన్షన్‌ను కక్షపూరితంగా భావించి, నేను రాష్ట్ర హైకోర్టులో న్యాయ పోరాటానికి పిటిషన్ దాఖలు చేశాను. హైకోర్టు నా వాదనలు విని, కలెక్టర్ కు యదావిధిగా సర్పంచ్ ఉత్తర్వులు మంజూరు చేసింది.హైకోర్టు ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య నాపై విధించిన సస్పెన్షన్‌ను తొలగిస్తూ, యథావిధిగా విధులు కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేశారు.ఈ న్యాయ పోరాటంలో నాకు ప్రతిక్షణం అండగా నిలిచిన రాష్ట్ర న్యాయ నిపుణులు అడ్వకేట్ నరేష్,అన్నకు ఎప్పటికప్పుడు నాకు తోడుగా నిలిచిన గ్రామ పెద్దలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు.నాపై నా గ్రామ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయను. ప్రజల ఓటుతో ఎన్నికైన గ్రామ సర్పంచ్‌గా గ్రామ అభివృద్ధినే లక్ష్యంగా పనిచేస్తాను. నా బలం, నా ధైర్యం నా గ్రామ ప్రజలే.కొన్ని దుష్ట శక్తులు నేను దళిత మహిళను అని కూడా చూడకుండా, చాలా సందర్భాల్లో అవమానపరుస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తూ తప్పుడు ఫిర్యాదులు చేశారు. న్యాయ పోరాటంలో నేను ఎంతటిదానో వారికి తెలిసొచ్చింది.ఇప్పటి నుండి పొలంపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం.24 గంటలు ప్రతి సంక్షేమ పథకాన్ని నా గ్రామ ప్రజలకు చేరే వరకు ప్రతి వీధిని, ప్రతి వార్డును తిరుగుతాను. ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తాను.గ్రామ ప్రజల ఆశీస్సులతో గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తాను. ఇక నాపై తప్పుడు ఫిర్యాదులతో వస్తే, చట్టపరంగా సరైన గుణపాఠం చెప్తాను అని హెచ్చరిస్తున్నాను. అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ వెంకటేష్ మాజీ సర్పంచ్ కొండి మల్లేశం పి రాజు, కుమారి యాదగిరి, యాటసత్యం, మారబోయిన ఐలయ్య, యాట ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు






## ఆస్పరి పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు

### ఘన స్వాగతం పలికిన కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ

**నీ మేలుకొలుపు : కర్నూలు జిల్లా, జులై 25:**
ఆస్పరి పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన ఆలూరు నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, నీటి పారుదల శాఖ మంత్రి టి.జి. భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జోనల్ కోఆర్డినేటర్ పల్లికూరు శ్రీనివాస రెడ్డి, ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నిజమైన బలం అని పేర్కొన్నారు. ప్రతి బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించి ప్రతి ఇంటికి చేర్చాలని పిలుపునిచ్చారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా క్రమశిక్షణ, అంకితభావం, సేవా దృక్పథంతో పనిచేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే రోజుల్లో మరింత బలమైన సంస్థగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ



సమావేశంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి ఇచ్చిన మార్గదర్శకాల మేరకు పార్టీ బలోపేతానికి సమిష్టిగా పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

## వికలాంగుల సంక్షేమానికి పెద్దపీట

**(ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ)**

**నీ మేలుకొలుపు : కరీంనగర్ జిల్లా,జులై /25:**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోని వికలాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం బిపెద్దపీటబి వేస్తోందని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శనివారం తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టిన వికలాంగుల పునరావాస కేంద్రం భవన నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, సమాజంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి పాటుపడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. వికలాంగుల పట్ల చిన్నచూపు ఉండకూడదని, గౌరవప్రదమైన జీవనం కొనసాగించే విధంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని ఆయన చెప్పారు. వికలాంగుల సంక్షేమం, ఆత్మగౌరవంతో కూడిన వారి జీవనానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వికలాంగుల సంఘాల కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు, సమావేశాలు,



శిక్షణ కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఈ పునరావాస కేంద్ర భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు,సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, వికలాంగుల అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని, ప్రజల సహకారంతో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. వికలాంగుల సంక్షేమ కేంద్రానికి సొంతభవనం నిర్మించ తలపెట్టడం నియోజకవర్గం లో ఇదే ప్రథమమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నుస్తులాపూర్ గ్రామ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాసరావు, డిఆర్డిఏ



ప్రాజెక్టు డైరెక్టర్ మచ్చ గీత, అడిషనల్ డిఆర్ఓ రవికుమార్,తిమ్మాపూర్ ఎంపీడీవో మల్హోత్ర, ఎంపీ ఓ సంపత్, వికలాంగుల సంక్షేమ శాఖ సిసి పద్మ ఫిజియోథెరపిస్ట్ రాజేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, నుస్తులాపూర్ సింగల్ విండో చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి, పోరండ్ల చైర్మన్ గోపు మల్లారెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ చెన్నబోయిన రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, పార్టీ నాయకులు ఎస్ఎల్ గౌడ్, దావు సంపత్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, కొండలరావు, కంది లక్ష్మీనారాయణ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేష్, మాచర్ల అంజయ్య, శ్రీధర్, కర్లపల్లి మహేందర్ డ్డి, కాసర్ల సంపత్ డాక్టర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అలంకారప్రాయంగా మారిన హుస్నాబాద్ చౌరస్తా..గాంధీ చౌక్ వాటర్‌ఫాల్...

## వార్డుల్లో పేరుకుపోతున్న సమస్యలు...

**నీ మేలుకొలుపు సిద్దిపేట జిల్లా , జూలై 25:**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో అభివృద్ధి పనుల నిర్వహణపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. పట్టణ నడిబొడ్డున గాంధీ చౌక్‌లో గాంధీ విగ్రహం చుట్టూ నిర్మించిన వాటర్‌ఫాల్ ప్రారంభంలో కొద్ది రోజులపాటు మాత్రమే పనిచేసి ప్రస్తుతం పూర్తిగా నిరుపయోగంగా మారింది. లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఈ వాటర్‌ఫాల్ నిర్వహణ లోపంతో కేవలం అలంకారప్రాయంగానే మిగిలిపోయిందని స్థానికులు విమర్శిస్తున్నారు.కొత్తగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ పాలకవర్గం పట్టణంలో నెలకొన్న సమస్యలపై సమగ్రంగా దృష్టి సారించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వార్డు కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం వారానికి ఒకసారి అయినా వార్డులను సందర్శించి సమస్యలను పరిశీలించే పరిస్థితి కనిపించడం లేదని అంటున్నారు.వార్డులకు నియమించిన అధికారులు, సంబంధిత సిబ్బంది కూడా సమస్యల పరిష్కారంలో చొరవ చూపకపోవడంతో పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని ప్రజలు చెబుతున్నారు.మిషన్ భగీరథ పైప్‌లైన్ పనుల కోసం తవ్విన రోడ్లకు శాశ్వత మరమ్మతులు చేపట్టకపోవడంతో అనేక చోట్ల సీసీ రోడ్లు ధ్వంసమయ్యాయి. తాత్కాలికంగా పూడ్చివేసిన ప్రాంతాల్లో మళ్లీ గుంతలు ఏర్పడి, కంకర పైకి తేలడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రమవుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పట్టణంలోని ప్రధాన కూడళ్లు, అభివృద్ధి పనులు, ప్రజా సౌకర్యాల నిర్వహణపై మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.





Printed by SIRIGIRI VARADARAJU and Published by SIRIGIRI VARADARAJU on behalf of SIRIGIRI VARADARAJU, and Printed at: Kanthi Publications, Door No:2-504/1, Adityanagar colony, Arasavalli, Srikakulam, Andhra Pradesh State, 532401, India, Printed and Published and Owned by SIRIGIRI VARADARAJU Door No: 18-11-12/1, Krishnanagar, Rajamahendravaram, East Godavari